# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 354 | పేజీలు: 4 | వెల: రూ.4/- | గురువారం 31 జులై 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## ఓటిటిల ద్వారా అశ్లీలతను సహించేది లేదు

### లోక్‌సభకు వెల్లడించిన కేంద్రమంత్రి మురుగన్

**న్యూఢిల్లీ, జులై 30 (నమస్తే ఉదయం)** ఓటీటీ వేదికల్లో విచ్చలవిడిగా అందుబాటులో ఉన్న అభ్యంతరకర వీడియోలను కట్టడి చేయడాన్ఇన కేంద్రం సమర్థించింది. ఇది విచ్చలవిడిని అడ్డుకునే చర్యగా పేర్కొంది. అశ్లీలతను ప్రసరం చేయకుండా నిరోధించడమే లక్ష్యంగా కేంద్రం చర్యలు చేపడుతోంది. అశ్లీలత, అనైతికత, హింసను ప్రోత్సహించే కంటెంట్‌ను ప్రసారం చేసే పలు ఓటీటీ వేదికలపై కొరడా ఝుళిపిస్తోంది. ఇటీవల 24 యాప్‌లు, వెబ్‌సైట్లపై నిషేధించగా.. ఇప్పటివరకు 43 ఓటీటీ- వేదికలను బ్లాక్ చేసినట్లు కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ సహాయమంత్రి డా.ఎల్.మురుగన్ లోక్‌సభకు వెల్లడించారు. అశ్లీలత, హింస, సాంస్కృతిక అంశాలపై సున్నితమైన కంటెంట్‌ను నియంత్రించేందుకు చట్టపరమైన, నైతిక ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టిన చర్యల్లో భాగంగానే 43 ఓటీటీ- ప్లాట్‌ఫారమ్‌లను నిషేధించినట్లు- పేర్కొన్నారు.

# ఉచితాల కోసం కొత్త డిస్కమ్

### సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

### రాష్ట్రం యూనిట్‌గా ఏర్పాటు చేయాలని సూచన

### వ్యవసాయానికి, ఇళ్లకు, స్కూళ్లు, కాలేజీలకిచ్చే ఉచిత విద్యుత్ దీని పరిధిలోకి..

### విద్యుత్ రంగంలో సంస్కరణలు తప్పనిసరి అని స్పష్టీకరణ

### రుణాలపై వడ్డీ భారం తగ్గేలా చర్యలు చేపట్టాలన్న సీఎం

### విద్యుత్ శాఖపై డిప్యూటీ సీఎం భట్టితో కలిసి సమీక్ష

**హైదరాబాద్, జులై 30 (నమస్తే ఉదయం)**

రాష్ట్రంలో కొత్తగా మరో విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కమ్) ఏర్పాటు కానుంది. వ్యవసాయానికి, ఇళ్లకు 200 యూనిట్ల వరకు, ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలకు ఇచ్చే ఉచిత విద్యుత్‌ను పర్యవేక్షించేందుకు వీలుగా ఒక ప్రత్యేక డిస్కమ్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇది రాష్ట్రం యూనిట్‌గా పని చేస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా పర్యవేక్షిస్తుందని చెప్పారు. డిస్కమ్‌ల స్థితిగతులు, ఆర్థిక క్రమశిక్షణ మెరుగుపడాలంటే విధిగా విద్యుత్ సంస్కరణలు అమలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు.

వివిధ ఆర్థిక సంస్థల నుంచి తీసుకున్న రుణాలపై వడ్డీ భారం తగ్గించుకునేందుకు వీలుగా రీస్ట్రక్చరింగ్‌కు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశించా రు. బుధవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్, జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎండీలు హరీశ్, కృష్ణభాస్కర్.. డిస్కమ్‌ల సీఎండీలు ముషారఫ్, వరుణ్‌రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం, రెడ్‌కో ఎండీ అనిల తదితరులతో సీఎం సమీక్ష జరిపారు.

**అధిక వడ్డీ రుణాలతో డిస్కమ్‌లు డీలా..**

విద్యుత్ రంగంలో సంస్కరణలు తప్పనిసరి అని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్ర విద్యుత్ విభాగాన్ని ప్రక్షాళన చేసేందుకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇందులో భాగంగానే ప్రస్తుతమున్న సదరన్, నార్తర్న్ డిస్కమ్‌లకు అదనంగా మరో డిస్కమ్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. కొత్త డిస్కమ్ పరిధిలోకి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్ పథకాలన్నీ తీసుకు రావడం వల్ల ప్రస్తుతం ఉన్న డిస్కమ్‌ల పనితీరు మెరుగుపడుతుందని వివరించారు. డిస్కమ్‌ల పునర్వ్యవస్థీకరణతో వాటిపై ఉన్న రుణ భారం కూడా తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. పది శాతం వడ్డీతో తీసుకున్న రుణాలతో ..మిగతా 2లో





# రష్యా సునామి

### ప్రపంచ దేశాల అప్రమత్తం

### జపాన్ తీరంతో పాటు, అమెరికాలోనూ ప్రభావం

### ప్రజలను అప్రమత్తం చేసిన ఆయాన దేశాలు

### సముద్ర తీరంలో ఎగిసి పడుతున్న రాకాసి అలలు

### చైనాలోనూ వాతావరణ బీభత్సం..భారీగా వర్షాలు

**మాస్కో, జులై 30 (నమస్తే ఉదయం)**

రష్యాలోని కామ్చాట్కా ద్వీపకల్పంలో బుధవారం 8.8 తీవ్రతతో భారీ భూకంపం సంభవించడంతో దీని ప్రభావంతో రష్యా, జపాన్ తీర ప్రాంతాలను సునామీ తాకింది. పలుచోట్ల రాకాసి అలలు ఎగసిపడుతున్నాయి. వీటితో పాటు- ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు, దీవులకు సునామీ ముప్పు పొంచి ఉంది. అమెరికాలోని ద్వీప రాష్ట్రం హవాయి మొత్తానికి సునామీ హెచ్చరిక జారీ అయింది. అలలు ఆరు అడుగుల ఎత్తు వరకు ఎగసిపడుతున్నాయి. రాష్ట్రం మొత్తం సునామీ సైరన్లు వినిపించాయి. దాంతో పర్యాటకులు, స్థానికులు తమ స్వస్థలాలను వీడి ఎత్తైన ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. ఒక్కసారిగా రాష్ట్ర ప్రజలంతా తరలుతుండటంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రోడ్లన్నీ ..మిగతా 2లో

# భారత్‌పై అక్కసు.. 25 శాతం టారీఫ్, పెనాల్టీ విధించిన ట్రంప్!

**న్యూఢిల్లీ, జులై 30 (నమస్తే ఉదయం)**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పని చేశారు. రష్యాతో వాణిజ్యం చేస్తున్న దేశాలపై ఆంక్షలు, జరిమానా భారం తప్పదని హెచ్చరించిన ట్రంప్.. భారత్‌పై 25శాతం టారిఫ్ ప్రకటించారు. తాము వారించినా వినకుండా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు ఇండియాపై టారీఫ్‌తో పాటు అదనపు పెనాల్టీ కూడా విధించారు. భారత్ మా మిత్రదేశం అంటూనే కొన్నిసార్లు కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పదని బుధవారం అమెరికా ప్రెసిడెంట్ తన సోషల్ మీడియా ఖాతా ట్రుత్ సోషల్ వేదికగా వెల్లడించారు. ఆగస్టు 1వ తేదీ నుంచి భారత్ దిగుమతి చేసుకొనే వస్తువులపై కొత్త టారీఫ్, పెనాల్టీ నిబంధనలు వర్తిస్తాయని ట్రంప్ వెల్లడించారు. 'భారత్ మాకు మిత్ర దేశమే. ఈ విషయాన్ని మేము మరువం. కొన్నేళ్లుగా ఇరుదేశాల మధ్య వ్యాపారం తక్కువ మోతాదులోనే కొనసాగింది. ఎందుకంటే ప్రపంచ దేశాలతో పోల్చితే ఇండియాలో టారీఫ్‌లు ఎక్కువ. భారత్ అనుసరించే వ్యాపార, వాణిజ్య నిబంధనలు కఠినంగా ఉంటాయి. నగదు రహిత వాణిజ్యానికి ఇవి పెద్ద అడ్డంకిగా మారాయి' అని ట్రంప్ పేర్కొన్నారు. అంతేకాదు భారత్, రష్యా మధ్య రక్షణ, ఇంధన పరమైన ఒప్పందాలపై ఆయన స్పందించారు. మోడీ ప్రకటన తెల్లారే.. 'రష్యా నుంచి భారత్ పెద్ద ఎత్తున తమ సైన్యానికి అవసరమైన ఆయుధాలను కొనుగోలు చేస్తోంది. ప్రస్తుతం ఆ దేశపు ఆయుధాలను భారీగా దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో చైనా, ఇండియాదే అగ్రస్థానం. అందుకే భారత్‌పై 25 శాతం టారీఫ్‌తో పాటు పెనాల్టీ కూడా విధిస్తున్నాం. ఆగస్టు 1 నుంచి ఈ కొత్త నిబంధనలు అమల్లోకి వస్తాయి' అని ట్రంప్ వెల్లడించారు. పాకిస్థాన్‌తో యుద్ధం విరమించాలని తమకు ఏ దేశాధినేత చెప్పలేదని ప్రధాని నరేంద్ర మోడీ లోక్ సభలో ప్రకటించిన మరునాడే ట్రంప్ టారీఫ్‌ల మోత మోగించడం గమనార్హం.





## నిసార్ శాటిలైట్ ప్రయోగం

# విజయవంతం

### భూ ఉపరితలం పరిశీలనలో

### ఇక విప్లవాత్మక మార్పులు

**హైదరాబాద్, జులై 30 (నమస్తే ఉదయం)**

నిసార్ ఉపగ్రహ ప్రయోగం విజయవంతమైంది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ, అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ సంయుక్తంగా అభివృద్ధి చేసిన భూపరిశీలనా ఉప గ్రహం 'నిసార్' సక్సెస్‌ఫుల్‌గా అంతరిక్షంలోకి దూసు కెళ్లింది. మొత్తం 2,392 కిలోల బరువున్న ఈ ఉపగ్రహాన్ని భారత్‌కు చెందిన రాకెట్ నిప్పులు చిమ్ముతూ నింగిలోకి మోసుకెళ్లింది. జీఎస్ఎల్‌వీ రాకెట్ నిసార్ ఉపగ్రహాన్ని 740 కిలోమీటర్ల ఎత్తులోని సూర్య అనువర్తిత కక్ష్యలోకి చేర్చింది. బుధవారం సాయంత్రం సరిగ్గా 5:40 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించారు.

## స్థానిక విజయం లక్ష్యంగా

# కాంగ్రెస్ వ్యూహం

### బిసి రిజర్వేషన్ల బిల్లు గట్టెక్కితేనే నెరవేరనున్న లక్ష్యం

### పార్టీలో ఉత్సాహం నింపేందుకు

### నేటి నుంచి మీనాక్షి పాదయాత్ర



**హైదరాబాద్, జులై 30 (నమస్తే ఉదయం)**

బిసి రిజర్వేషన్లు ప్రకటించినా..రాష్ట్రపతి ఇంకా ఆమోదించలేదు. దీనిపై కేంద్రాన్ని నిందిస్తూ కాంగ్రెస్ ఉద్యమకార్యాచరణకు సిద్ధం అవుతోంది. ఢిల్లీలో ఆందోళన చేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. 42శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తోంది. బిజెపి మాత్రం ఇది ఆమోదయోగ్యం కాదనిచెబుతోంది. అందులో ముస్లిం రిజర్వేషన్లు తొలగించాలని చెబుతోంది. మొత్తంగా ఎవరి రాజకీయం వారిది. ఎవరి ఆలోచన వారిది. ఈ క్రమంలో ఆర్డినెన్స్ పాస్ కాకుంటే.. మావ్యూహం మాకుందని సిఎం రేవంత్ పదేపదే చెబుతున్నారు. అదేంటన్నది ఇప్పుడే తెలియదు. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం స్థానాల్లో విజయం సాధించాల్సిందేనని పట్టుదలతో కాంగ్రెస్ పనిచేస్తోంది. ఇప్పటికే క్షేత్రస్థాయిలో కార్యకర్తలకు సందేశాలు వెళ్లాయి. మరోవైపు ఏఐసిసి నాయకురాలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ జూలై31 గురువారం నుంచి ..మిగతా 2లో

## జోగులాంబ ఆలయాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలి: మంత్రి కొండా సురేఖ

### జోగులాంబ మాస్టర్ ప్లాన్ పై దేవదాయ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం

### రూ.382.5 కోట్లతో ఆలయం సమూల అభివృద్ధి



**అలంపూర్, 30జూలై (నమస్తే ఉదయం):** అష్టదశ శక్తి పీఠాలలో ఒకటైన అలంపూర్ జోగులాంబ ఆలయాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో జోగులాంబ ఆలయ మాస్టర్ ప్లాన్ పై దేవదాయ శశాఖ ఉన్నతాధికారులతో మంత్రి సురేఖ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎండోమెంటు డిపార్టుమెంటు ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ వెంకటరావు, తెలంగాణ ధార్మిక అడ్వైజర్ గోవింద హరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... జోగులాంబ ఆలయాల అభివృద్ధి విషయంలో తమ ప్రభుత్వం ఎక్కడా రాజీ పడదని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు వివరించారు. కృష్ణ..తుంగభద్ర నదుల సంగమ ప్రాంతంలో జోగులాంబ శక్తి పీఠం ఉందని. ఈ టెంపుల్ ప్రగతికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో భక్తులు, సందర్శకులు, పర్యాటకులు పెద్ద సంఖ్యలోనే వచ్చినా..ఆ మేరకు నిర్మాణ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ టెంపుల్‌ను మూడు విడతల్లో అభివృద్ధి చేస్తున్నామని, మొత్తం రూ. 382.5 కోట్లతో అభివృద్ధి చేపడుతున్నట్టు వివరించారు.

# ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కాపాడండి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, జూలై 30(నమస్తే ఉదయం) ప్రభుత్వ భూములను పరిరక్షించి, ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా భూములు కేటాయించండని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కలెక్టర్ ను కోరారు. బుధవారం మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ని అంతాయిపల్లి లోని కలెక్టరేట్లో మర్యాదపూర్వకంగా కలిసి మల్కాజ్గిరి నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనుల, ప్రభుత్వభూముల పరిరక్షణ పై చర్చించారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా భూముల కేటాయింపులు వంటి పలు విషయాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి , సంబంధిత కాలనీ, బస్తీ వాసులు నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ భూములు కబ్జాలకుగురవుతున్నాయని, కబ్జాల నుంచి కాపాడి ప్రజా ఉపయోగపడే విధంగా అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లుకు కేటాయించాలని మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఆరు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లకు, లైబ్రరీలకు 15 వ ఫైనాన్స్ కమిషన్ ప్రకారం నిధులు ఉన్నాయి, ప్రభుత్వ భూములు కేటాయిస్తే జిహెచ్ఎంసి ద్వారా యూపీహెచ్ సీ లు కట్టడానికి సిద్ధంగా ఉన్నారని.మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లకు కోసం భూములు కేటాయించాలని నియోజకవర్గంలోని ప్రభుత్వ ఖాళీ స్థలాలను గుర్తించడం జరిగిందని ఆ ఖాళీ స్థలాలను స్వాధీనం చేసుకొని మల్టీపర్పస్కు కేటాయిస్తే జిహెచ్ఎంసి ద్వారా నిర్మించుకోవడానికి వీలవుతుందని.ముస్లిం, క్రిస్టియన్లకు స్మశాన వాటికల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని తెలిపారుఇటీవల జరిగిన దిశ మీటింగ్లో గతంలో జరిగిన దిశ మీటింగ్ లో పేర్కొన్న అంశాలను పరిగణలకు తీసుకొని వాజ్ పాయ్ నగర్ లో ఉన్న ఇంటర్మీడియట్ కాలేజ్ , డిగ్రీ కాలేజ్ లో ఉన్న పరిస్థితులను వివరించినప్పుడు అర్థం



చేసుకొని సందర్శించి వెంటనే రెండున్నర కోట్ల నిధులను కేటాయించడం జరిగింది అలాగే అదనపు తరగతి గదులు నిర్మించడానికి చర్యలు తీసుకున్నారు , మల్కాజ్గిరి ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ సందర్శించి మెరుగైన వసతులకు కృషి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.బ్రాహ్మణ కమ్యూనిటీ భవనం కోసం స్థలాన్ని కేటాయించాలని మల్కాజ్గిరి లో అత్యధికంగా బ్రాహ్మణ కులస్తులు ఉండడంతో వారు కర్మకాండలు చేసుకోవాలనుకున్న పెళ్లిలు చేసుకోవాలనుకున్న, పేద బ్రాహ్మణులకు అవసరాలకు వాడుకునే విధంగా బ్రాహ్మణ కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలని కోరారు. జీవో 58, 59 ద్వారా దరఖాస్తు చేసుకున్న పేదలను గుర్తించి అవకతవకలు జరగకుండా పరిశీలించి జీవో 59 ద్వారా డబ్బులు చెల్లించిన వారికి ల్యాండ్ రెగ్యులరైజేషన్ చేయాలని,ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయని కాపాడాలని గతంలో ఇచ్చిన దరఖాస్తులకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి కూడ స్పందన లభించడం జరిగింది అక్కడినుంచి యాక్షన్ టేకెన్ రిపోర్ట్ పంపించాలని కలెక్టర్ ని కోరడం జరిగింది.కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ స్థలాలు , సర్వేనెంబర్ 844 హైదరాబాద్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ల మధ్య, మల్కాజ్గిరి మారేడుపల్లి మండలాలు భౌగోళిక సరిహద్దులు సూచించకపోవడంతో దాదాపు 55 ఎకరాల స్థలం కబ్జాలకు గురి అవుతున్నాయని అలాంటి స్థలంలో నవోదయ స్కూల్లో ఏర్పాటు చేసే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఎ.డి. సర్వే చేయించాలని.ఇటీవల మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మంత్రి డి. శ్రీధర్ బాబు ని కలిసి సబ్ రిజిస్టర్ ఆఫీస్, డిగ్రీ కాలేజ్ స్థలం కేటాయించాలని కోరగా కలెక్టర్ ని ఆదేశిస్తూ రాసిన లేఖలను అందజేయడం జరిగింది.సర్వే నెంబర్ 844 హిల్ టాప్ కాలనీలో ప్రభుత్వ భవనమును అంగన్వాడీ సెంటర్ కు లేదా మహిళా భవన్ కేటాయించాలని.సర్వేనెంబర్ 278 టెలికం కాలనీ వినోబా నగర్ లో ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని అదేవిధంగా యాప్రాల్ సర్వేనెంబర్ 171 లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించి ప్రజలకు ఉపయోగపడే విధంగా మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ల నిర్మించాలని.సర్వేనెంబర్ 582 ,583 ప్రభుత్వ స్థలాన్ని కబ్జాలకు గురికాకుండ పరిరక్షించాలని కోరారు.అల్వాల్ జొన్న బండ ప్రాంతంలో సర్వేనెంబర్ 22 , 23లో ప్రజల కొనుక్కున్న ప్లాట్లను కబ్జా చేసి ప్రైవేటు వ్యక్తులు రాక్ ల్యాండ్ ఎవెన్యూ అపార్ట్మెంట్లు నిర్మిస్తున్నారని స్థలాన్ని పరిరక్షించి అక్కడ నూతన భవనాలకు అనుమతులు ఇవ్వకూడదని.మౌలాలి ప్రాంతంలో వోక్స్ బోర్డ్ భూములలో రిజిస్ట్రేషన్స్ జరిగేలా కృషి చేయాలని.పేద మహిళలకు ఉపాధి కల్పన కొరకు కుట్టుమిషన్లు అందజేయాలని. పై విషయాలను ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి వినతి పత్రాలను అందజేస్తూ కలెక్టర్ కి సవివరంగా వివరించారు. అందుకుగాను కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి అభివృద్ధికి తోడ్పడుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్, తోట నరేందర్ రెడ్డి,డోలి రమేష్, చిన్న యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి,లక్ష్మణ్ యాదవ్, హేమంత్ పటేల్,యాదగిరి గౌడ్, రాజశేఖర్ రెడ్డి, రాజు, విజయ్ శేఖర్, జనార్ధన్, అరవింద్, అరుణ్, విజయ్, ఉష శ్రీ, సూర్యకుమారి, పర్వీన్ వివిధ కాలనీ ,బస్తీ వాసులు, కుల సంఘాల నాయకులు, మహిళలు కార్యకర్తలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



గ్రామ సభలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

## మిరాశి పల్లి గ్రామంలో దండోరా జెండా ఎగరవేసిన మందకృష్ణ మాదిగ

కొత్తకోట, జూలై 30(నమస్తే ఉదయం) కొత్తకోట మండలంలోని మీరాశి పల్లి గ్రామం లో దండోరా జెండాను పద్మశ్రీ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి.మోర్చా మండల అధ్యక్షులు మొగులన్న,పసుపుల ప్రభాకర్,రాజేష్,నరసింహ,రాములు, రమేష్, మోహన్, రాజు,అభి తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

కొత్తకోట, జూలై 30(నమస్తే ఉదయం) కొత్తకోట మండలం దంతనూరు కు చెందిన యం జయప్రద శ్రీనివాస్ రెడ్డి (పోలీస్ డిపార్ట్మెంట్) దంపతుల పుత్రిక తేజస్విని రెడ్డి, సూర్య భూపాల్ రెడ్డి వివాహ వేడుకలు బుధవారం జరిగాయి. ఈ వివాహ వేడుకల్లో కొత్తకోట మండలంసీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి,డి నాగార్జున రెడ్డి, మాజీ ఎంపీపీ జె నాగన్న ,మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మూలమల రఘునాథ్ రెడ్డి , కొండ సూర్య కళ లోకనాథ్ రెడ్డి ,మర్యాద సందీప్ రెడ్డి, కిష్టయ్య చారి ,పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించచారు.




## పాతపాలెం శ్రీ శ్రీ శివాలయం పూజలో పాల్గొన్న డికె.స్నిగ్దా రెడ్డి

కేటి దొడ్డి, జూలై 30(నమస్తే ఉదయం) కేటిదొడ్డి మండలంలో పాతపాలెం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ శివాలయం దేవాలయం లోనీ శివలింగం, నంది,గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట ధ్వజస్తంభం మహోత్సవానికి బిజెపి జిల్లా ఇంచార్జ్ డికె.స్నిగ్దా రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి,గద్వాల పోటీ చేసిన అభ్యర్థి బలిగేర శివారెడ్డి,బిజెపి సినియర్ నాయకులు మిర్జాపురం రామచంద్ర రెడ్డి, దేవేందర్ రెడ్డి, ఎర్ర బీమ్ రెడ్డి,నాగిరెడ్డి, పాండు రెడ్డి, మోహన్ రెడ్డి,వెంకటేష్ యాదవ్,గద్వాల మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.



## రైతుల వ్యవసాయ రక్షణకు ఉద్యమాలే శరణ్యం

### అఖిలభారత రైతు సమాఖ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వల్లెపు ఉపేందర్ రెడ్డి

### రైతాంగ ఉద్యమాలకు ఆదర్శం కామ్రేడ్ ఓంకార్

### పాలకుల విధానాలతో దివాలా తీస్తున్న రైతాంగం

వరంగల్ జులై 30 (నమస్తే ఉదయం బ్యూరో):ప్రభుత్వాల విధానాలతో వాస్తవ సాగుదారులైన రైతులకు ఉత్పత్తి ఖర్చులు పెరిగి పండిన పంటకు కనీస మద్దతు ధర రాక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వ్యవసాయాన్ని వీడి కూలీలుగా కార్మికులుగా మారుతున్నారని ఎ ఐ కె ఫ్ రాష్ట్ర అధ్యక్షులు వల్లెపు ఉపేందర్ రెడ్డి అన్నారు. రైతుల వ్యవసాయ రక్షణకు బలమైన ఉద్యమాలే ఏకైక శరణ్యమని ఆ దిశలో రాజకీయాల కతీతంగా రైతాంగాన్ని ఐక్యపరచాలని పిలుపునిచ్చారు. బుధవారం అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్), హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మాజీ ఎమ్మెల్యే అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాల్లో భాగంగా రైతాంగ ఉద్యమాలు ఓంకార్ పాత్ర అనే అంశంపై శాయంపేట మండలం రైతు వేదికలో జిల్లా సదస్సు సమావేశం ఏఐకేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వక్కల కిషన్ అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఎ ఐ కె ఫ్ రాష్ట్ర అధ్యక్షులు వల్లెపు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ తన జీవితాన్ని తాడిత పీడిత ప్రజల విముక్తి కోసం త్యాగం చేశారని, దున్నేవాడికే భూమి కావాలని ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1 లక్ష 67 వేల ఎకరాల భూములను పేదలకు దక్కేలా కృషి చేశారని, ఆదివాసి గిరిజనులకు 1/70, పిసా చట్టాలను, రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్ ను తూచా తప్పకుండా అమలు చేయాలని పోడు రైతులందరికీ హక్కులు కల్పించాలని, తునికాకు గిట్టుబాటు రేట్లు ఇవ్వాలని అనేక నిర్బంధాలను తట్టుకొని భూస్వాములకు పాలకులకు వ్యతిరేకంగా పోరాడి అనేక విజయాలు సాధించిన గొప్ప వ్యక్తి అని నర్సంపేట నుంచి అసెంబ్లీకి శాసనసభ్యుడిగా ఐదు దఫాలుగా తిరుగులేని మెజారిటీతో ఎన్నికై చట్టసభలను కష్టజీవుల సమస్యల పరిష్కారానికి ప్రశ్నించే గొంతుకగా అసెంబ్లీ టైగర్ గా నిలిచాడని పేర్కొన్నారు. ఆయన త్యాగాలు ఆదర్శాల స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక చట్టాలను విధానాలను నిరసిస్తూ పండించిన పంటకు కనీస మద్దతు ధర చట్టాన్ని పోడు భూములకు అటవీ హక్కులను సాధించుకునేందుకు మార్కెట్ దోపిడిని నివారించేందుకు రాజకీయాలకతీతంగా రైతాంగాన్ని ఐక్యం చేసి పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి. జిల్లా కమిటీ సభ్యులు మహమ్మద్ ఉస్మాన్. పెద్దిరెడ్డి మహేందర్ రెడ్డి. యువజన సంఘం జిల్లా నాయకులు కర్ర రాజిరెడ్డి. నీల రవీందర్. విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి,కర్ర మనోధర, సతీష్,రాజమౌళి ,రవీందర్, రాజేశ్వరరావు,మల్లారెడ్డి, ప్రభాకర్ రావు,మంద భద్రయ్య,కూనూరు వెంకటేశ్వర్లు,రాజమౌళి, సునీలు, రాజేశ్వరి, శంకరు, బాబురావు,రాజన్న, సీతారామరెడ్డి, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

### విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర ప్రభుత్వం పైన పోరాటానికి సిద్ధం

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 30(నమస్తే ఉదయం) గద్వాల నూతన ఎస్ఎఫ్ఐ కళాశాల కమిటి ఎన్నిక బుధవారం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాఅధ్యక్షులు దామెర కిరణ్ హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా లిఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపా అధ్యక్షులు దామెర కిరణ్ మాట్లాడుతూ... విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు రాష్ట్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు. సంవత్సరాలు గడుస్తున్న విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ఏమాత్రం కూడా ప్రభుత్వం ముందడుగు వేయలేకుండా పోతుందని వారు అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం వాగ్దానాల ప్రభుత్వంగానే మిగిలిపోయింది విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ఏమాత్రం కూడా సోయిలేకుండా కాలం గడుపుతున్నారు. ఒకపక్క అకడమిక్ ప్రారంభమై రెండు నెలల గడుస్తున్న ప్రభుత్వ పాఠశాలలో అనేక సమస్యలతో స్వాగతం పలుకుతున్నాయి, కనీసం ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు అందరిని పరిస్థితి నెలకొందని వారు తెలియజేశారు. గురుకులలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో చదువులని విద్యార్థులు కొనసాగిస్తున్నారు, ఈ సంవత్సరం సగానికి సగం ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గురుకుల పాఠశాలలో మూసి వేయడం జరిగిందని వారు అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక పక్క ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తానని నీతి మాటలు చెప్తుంది కానీ వాగ్దానం అమలు చేయడంలో పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రతి శాఖ మంత్రిని నియమిచ్చిన ప్రభుత్వం విద్యాశాఖకు మంత్రి లేక పోవడాన్ని ఏ విధంగా చూడవచ్చు? స్వయంగా ముఖ్యమంత్రి వద్దనే విద్యాశాఖ ఉంచుకొని విద్యార్థుల సమస్యలు పట్టించుకోకుండా కేవలం వారి యొక్క సొంత ప్రయోజనాలకు మాత్రమే పరిమితం అవుతూ ఉన్నారు. ఇప్పటికీ విద్యాశాఖ పైన ఉన్నతాధికారులతో సమీక్ష చేయలేని పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉందని వారు అన్నారు, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల కలెక్టరేట్ ముందు భారీ ఎత్తున కలెక్టర్ కార్యాలయాన్ని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్యార్థుల సమస్యల పైన స్పందించి పరిష్కరించాలని కోరుతున్నామని వారు అన్నారు..ఈ కార్యక్రమంలో ఇమ్రాన్ ధనుష్ ఈశ్వర్ నవీన్ శివ బన్నీ రేహాన్ జగదీష్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక విజయం లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహం

మొదటి పేజీ తరువాయి...

పాదయాత్రకు సిద్ధం అవుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టు- కుని ఈ నెల 31 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకూ తొలి విడత పాదయాత్ర, పల్లె నిద్ర, శ్రమదానం చేయడానికి త్రిముఖ వ్యూహాన్ని ఆమె ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్తో కలిసి నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే క్వార్టర్లో సమావేశమయ్యారు.పది ఉమ్మడి జిల్లాల పార్టీ ఇన్ఛార్జిలు, పార్లమెంటు వారీగా నియమితులైన ఇన్ఛార్జిలుగా నియమితులైన ఉపాధ్యక్షులు, పిసిసి ప్రధాన కార్యదర్శులు, జిల్లా పార్టీ అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. పాదయాత్రలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలని, జన సమీకరణ, భారీ ఏర్పాట్లు-, పెద్ద ఎత్తున కార్యకర్తల సమావేశం ఏర్పాటు- చేయడం గురించి మీనాక్షి సూచన చేశారు. ఈ నెల 31న రంగారెడ్డి జిల్లా పరిగిలో సాయంత్రం 5 గంటలకు పాదయాత్రకు ఆమె శ్రీకారం చుట్టనున్నారు. మీనాక్షి నటరాజన్తో పాటు- పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పార్టీ నాయకులు, వివిధ కార్పోరేషన్ల చైర్మన్లూ పాదయాత్రలో పాల్గొంటారు. దీనిని విజయవంతం చేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే పార్టీ నాయకులను, కార్యకర్తలు ఆమె పరుగులు పెట్టిస్తున్నారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేవాల మేరకు సెప్టెంబర్లోగా స్థానిక ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంది. అయితే మీనాక్షి పాదయాత్ర కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం ఉపయోగ పడుతుందో చూడాలి.



ఇద్దరు మనమరాళ్లతో ముద్దుల అమ్మమ్మ

## రష్యా సునామీ

మొదటి పేజీ తరువాయి...



కారులతో బారులు తీరాయి. ఆ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారాయి. ఇక అలస్కాలోని కొన్ని ప్రాంతాలను అమెరికా వాతావరణ విభాగం అప్రమత్తం చేసింది. అమెరికా వాతావరణ విభాగం కీలక హెచ్చరిక జారీ చేసింది. సునామీ తీవ్రతను తేలిగ్గా తీసుకోవద్దని, ఫొటోల కోసం తీరానికి వెళ్లొద్దని చెప్పింది. ఒక్క అలతో సునామీ రాదని, అలలు పెద్దసంఖ్యలో వస్తాయని, సముద్రం నుంచి తీరానికి వచ్చే నీటి పరిమాణం భారీగా ఉంటుందని వెల్లడించింది. ఇదిలాఉంటే.. జపాన్ తీర ప్రాంతంలోని 9 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తోంది. చైనాకు ఈ ప్రకృతి విపత్తు ముప్పు పొంచి ఉంది. సునామీనే కాకుండా సైక్లోన్ ప్రమాదమూ ఉంది. దాంతో షాంఘైలోని 28 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. విమానాలు, బోట్ సర్వీసులను నిలిపివేశారు. ప్రస్తుతం తూర్పు చైనాలో ఈదురుగాలులు, భారీ వర్షాలు కురుస్తున్నాయి. రష్యాలో తూర్పు ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున వచ్చిన భారీ భూకంపం కారణంగా దాంతోపాటు- చుట్టు-పక్కల దేశాలపై సునామీ అలలు విరుచుకు పడ్డాయి. అలలు తాకిన దీవుల్లో రష్యా అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. ఈ సునామీ వల్ల ఆయా ప్రాంతాల్లో వరదలు సంభవించాయి. పలు నిర్మాణాలు దెబ్బతిన్నాయి.

## ఉచితాల కోసం కొత్త డిస్కామ్

మొదటి పేజీ తరువాయి...

డిస్కమ్లు డీలా పడ్డాయని అన్నారు.

### స్కూళ్లు, సర్కారు కార్యాలయాలకు సౌర విద్యుత్

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని అందుబాటులోకి తీసుకురావాలని సీఎం ఆదేశించారు. జిల్లాల వారీగా అనువైన భవనాలను గుర్తించే బాధ్యతను ఆయా జిల్లాల కలెక్టర్లకు అప్పగించాలన్నారు. రాష్ట్ర సచివాలయానికి కూడా సౌర విద్యుత్ అందించాలని, వెంటనే ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎండాకాలంలో సచివాలయంలో వాహనాల పార్కింగ్ ఇబ్బందిగా మారిన నేపథ్యంలో సోలార్ రూఫ్ టాప్ షెడ్లు ఏర్పాటు చేయాలని చెప్పారు.

### 2.10 లక్షల మంది ఎస్టీ రైతులకు లబ్ధి చేకూర్చాలి

ఇందిర సోలార్ గిరి జల వికాసం పథకం రాష్ట్రంలోని అన్ని గిరిజన, ఆదివాసీ తండాలు, ఏజెన్సీ ఏరియాల్లో యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మూడేళ్లలో 2.10 లక్షల మంది ఎస్టీ రైతులకు ఈ పథకం వర్తింపజేయాలని, 6 లక్షల ఎకరాలకు సౌర విద్యుత్ పంపుసెట్లను అందించాలని చెప్పారు.

# రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బోరు వేయించిన పూర్వ విద్యార్థులు


రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బోరు కు భూమి పూజ చేసిన విశ్రాంత ఉపాధ్యాయులు అనంత రెడ్డి, జంగయ్య, 1982 83 బ్యాచ్ విద్యార్థులు


ఉపాధ్యాయులకు సన్మానం

## చిన్న నాడు తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులు అనంతరెడ్డి, జంగయ్య భూమి పూజ

## ఉపాధ్యాయులకు సన్మానం చేసి పాదాభివందనాలు చేసిన విద్యార్థులు

బుద్వేల్, జూలై 30 (నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు తమ స్వంత ఖర్చులతో బోరు వేయించారు. పాఠశాలలో బోరు పాడైందని, విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతున్నాయని ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ ఎం సుగుణ బీజేపీ నాయకుడు , పూర్వ విద్యార్థి అయిన వై శ్రీధర్ తో చెప్పగా ఆయన 1982 83 బ్యాచ్ విద్యార్థులు వై చిన్మయానంద స్వామి, ఎం కృష్ణ రావుల దృష్టికి సమస్యను తీసుకువచ్చారు. వారు తమ తరగతి కి చెందిన విద్యార్థులందరికీ సమస్యను వివరించి పాఠశాలలో తమ స్వంత ఖర్చులతో బోరు వేయడానికి ముందుకు వచ్చారు.

**తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను పిలిచి వారి చేత బోరు కు పూజలు చేయించిన విద్యార్థులు :**

రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తమకు చిన్ననాడు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులు అనంత రెడ్డి, జంగయ్య మాస్టర్లను పిలిచి వారి చేత బోరు వేసే ముందు పూజలు చేయించారు.

**ప్రేయర్ లో పాల్గొన్న విశ్రాంత ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు**

బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రేయర్ లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎం సుగుణ లో కలిసి విశ్రాంత ఉపాధ్యాయులు అనంతరెడ్డి, జంగయ్య , పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అనంతరెడ్డి సార్, జంగయ్య సార్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ ఎం సుగుణ లను సన్మానించారు. అదేవిధంగా 1982 83వ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఎం. కృష్ణ రావు ని కూడా సన్మానం చేశారు. పాఠశాల తరఫున డాక్టర్ ఎం సుగుణ విశ్రాంత ఉపాధ్యాయులైన అనంతరెడ్డి, జంగయ్య లకు సన్మానం చేశారు.

**80ఫీట్లకు నీరు పడగా 515 ఫీట్లు బోరు వేయించిన పూర్వ విద్యార్థులు**

80 ఫీట్లకే నీరు రాగా 515 ఫీట్ల వరకు బోరు వేయించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాడిశెట్టి కృష్ణారావు, యతి పతి చిన్మయానంద స్వామి, శోభ, బి పద్మారావు, కొంగళ్ళ శ్రీనివాస్, జి నరసింహ, రవీందర్ , వై వివేకానంద , ఇక్బాల్, అక్కిరాజు సుబ్బారావు, పీవీ సత్యనారాయణ , డి యాదగిరి లు మాట్లాడుతూ, తాము చదువుకున్న పాఠశాలలో బోరు వేయించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని సమాజానికి ఉపయోగపడే వారిగా ఎదగాలన్నారు, ఉపాధ్యాయులను గౌరవించాలని, సంస్కారవంతమైన జీవితాన్ని జీవించాలని సూచించారు.

**చాలా సంతోషంగా ఉంది : విశ్రాంత ఉపాధ్యాయులు**

తాము చిన్ననాడు విద్యాబుద్ధులు చెప్పిన విద్యార్థులు 40 సంవత్సరాలు తర్వాత చదువుకున్న పాఠశాలలో బోరు వేయించడం, అది మా చేతుల మీద పూజలు చేసి ప్రారంభించడం సంతోషంగా ఉందని విశ్రాంత ఉపాధ్యాయులు అనంతరెడ్డి, జంగయ్య లు తెలిపారు. రాజేంద్రనగర్ లో చదువుకున్న విద్యార్థులు చక్కటి సంస్కారవంతులని గుర్తు చేశారు.

**1982 83 బ్యాచ్ విద్యార్థుల సహకారంతో బోరు వేసాం :**

1982 83 లో రాజేంద్రనగర్ ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులందరి సహకారం, భాగస్వామ్యంతో బోరు వేయించాం అని మాడిశెట్టి కృష్ణారావు, యతి పతి చిన్మయానంద స్వామి తెలిపారు. రాజేంద్రనగర్ లో చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి ముందుకు రావాలన్నారు.


జంగయ్య..


అనంత రెడ్డి..


మాడిశెట్టి కృష్ణా రావు...


వై చిన్మయానంద స్వామీ..


డాక్టర్ ఎం సుగుణ


ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ను కలిసి సన్మానిస్తున్న టాసా ప్రతినిధులు

# వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల నియామకాలను చేపట్టాలి

బుద్వేల్, జూలై 30(నమస్తే ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ను ప్రజా భవన్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. వర్శిటీలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ నియాయకాలను వెంటనే చేపట్టాలని కోరారు. 2018 తర్వాత వర్శిటీ లో నియామకాలు జరుగలేదన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న అద్యాపకుల వయో పరిమితిని 65 సంవత్సరాలకు పెంచాలన్నారు. బోధన సిబ్బందికి కేటాయించిన క్వార్టర్లను అక్రమంగా వాడుకుంటున్న ఇతర శాఖల ఉద్యోగుల ను ఖాళీ చేయించి విశ్వవిద్యాలయం లో పనిచేస్తున్న అద్యాపకులకు కేటాయించేలా చూడాలన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టీ విక్రమార్కను కలసిన వారిలో తెలంగాణ అగ్రికల్చరల్ సైంటిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కె. పవన్ చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సల్లా సౌజన్య, ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.కమలాకర్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ పి.రమేశ్, కోశాధికారి డాకర్ పి.ప్రశాంత్ లు ఉన్నారు.

# అభివృద్ధి పనులకు మంజూరి ఇవ్వండి

**తోకల శ్రీనివాస్ రెడ్డి**


జోనల్ కమిషనర్ టి వెంకన్న ను కలిసి వినతి పత్రం అందచేస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

బుద్వేల్, జూలై 30 (నమస్తే ఉదయం) మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలో రూ.2.6 కోట్ల రూపాయల వ్యయం కానున్న అభివృద్ధి పనులకు అంచనాలు వేయడం జరిగిందని, ఆ పనులకు మంజూరు ఇవ్వాలని కోరుతు కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి బుధవారం దక్షిణ మండలం జోనల్ కమిషనర్ టి.వెంకన్న ను కలసి వినతి పత్రం అందజేశారు. డివిజన్ పరిధిలో చాలా సీసీ రోడ్లు అవసరం అన్నారు. వాటికి త్వరగా మంజూరు ఇచ్చినట్లయితే ప్రజలకు మేలు చేసిన వారమౌతామని తెలిపారు. దానికి జోనల్ కమిషనర్ వెంకన్న సానుకూలంగా స్పందించినట్లు తోకల శ్రీనివాస్ డ్డి తెలిపారు.

**వివిధ బస్తీలలో కార్పొరేటర్ తోకల పర్యటన :**

మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డినగర్, మైలారేవుపల్లి ప్రాంతాలలో బుధవారం కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జరుగుతున్న పనులు నాణ్యతగా జరిగేటట్లు చూడాలన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బీసీ సెల్ ఏర్పాటు


ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య

బుద్వేల్, జూలై 30 (నమస్తే ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బీసీ సెల్ ఏర్పాటు కు వర్శిటీ పాలక మండలి బుధవారం తీర్మాణం చేసిం ది. బీసీ సమాజానికి చెందిన విద్యార్థులకు, ఉద్యోగుల సంక్షేమానికి తీసుకోవలసిన చర్యల గురిం చి ఈ సెల్ సూచిస్తుందన్నారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య మాట్లాడుతూ, వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బీసీ సెల్ ఏర్పాటు చేయాలని ఉద్యోగులు, విద్యార్థులు వినతి పత్రాలు అందజేశారన్నారు. దీనిపై అన్ని కోణాల్లో చర్చించిన తర్వాత విశ్వవిద్యాలయాలలో బీసీ సెల్ ఏర్పాటు గురించి 2018లో యూనివర్శిటీ గ్రాంట్ కమిషన్ ఇచ్చిన మార్గదర్శకాల గురించి, 2008లో అశోక్ కుమార్ ఠాకూర్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సు ప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులపై పాలకమండలి చర్చించి నిర్ణయం తీసుకున్నామన్నారు. ఉస్మానియా, కాకతీయ, ఇతర విశ్వవిద్యాలయాలలో ఇప్పటికే గత కొన్ని ఏళ్ల క్రితం బీసీ సెల్ ఏర్పాటు చేసిన విషయాన్ని గురించి చర్చించి వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బీసీ సెల్ ఏర్పాటు గురించి నిర్ణయం తీసుకున్నామన్నారు.

# పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం పాదయాత్రగా బయలుదేరిన విద్యార్థులు



గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 30(నమస్తే ఉదయం)గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఉండవెల్లి మండలం అలంపూర్ చౌరస్తాలో గల మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర పాఠశాల విద్యార్థులు పాదయాత్రగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బయలుదేరారు. బుధవారం ఉదయం గురుకుల పాఠశాలకు చెందిన 10వ తరగతి చదువుతున్న సుమారు 56 మంది విద్యార్థులు 44వ జాతీయ రహదారి మీదుగా నడుచుకుంటూ బయల్దేరారు. 7 కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్తున్న విద్యార్థులను పోలీసులు వారించిన వినకుండా వెళ్లడంతో అలంపూర్ సీఐ రవిబాబు, ఉండవెల్లి ఎస్ఐ శేఖర్, మానవపాడు ఎస్ఐ చంద్రకాంత్ తన సిబ్బందితో ఇటిక్యాల పాడు స్టేజికి చేరుకుని విద్యార్థుల సమస్యల పై ఆరా తీశారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో నిత్యం అన్నంలో పురుగులు వస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. విద్యార్థులకు సరిపడా అన్నం అందుబాటులో లేదని, 5వ తరగతి నుండి 10వ తరగతితో పాటు ఇంటర్ చదువుతున్న విద్యార్థులు 635 మంది ఉండటంతో బాత్రూరూమ్ ల సమస్య తీవ్రంగా ఉందన్నారు. బాత్రూమ్ కోసం వ్యవసాయ పొలాల వెంట వెళ్లాల్సిన దుస్థితి ఉన్నట్లు విద్యార్థులు పేర్కొన్నారు. మినరల్ వాటర్ ప్లాట్ రిపేర్ లో ఉండటంతో తాగునీటి సమస్యతో బాధపడుతున్నట్టు విద్యార్థులు పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల ను అధికారులకు విన్నాంచినా పట్టించుకోవడంలేదని కన్నీటి పర్యంతం అయ్యారు. అలాగే గురుకుల పాఠశాల బిల్డింగ్ ఓనర్ ధర్మారెడ్డి విద్యార్థులకు కల్పించాల్సిన వసతులను కల్పించకుండా నిత్యం పాఠశాలలో ఉంటూ విద్యార్థులను దూషిస్తున్నారని, ఒక విద్యార్థికి సెల్ ఫోన్ తో కొట్టడం వల్ల తలకు గాయాలైనట్లు విద్యార్థులు వివరించారు. ఈ సందర్భంగా అలంపూర్ సీఐ, ఎస్ఐలు జాతీయ రహదారి పై నడుచుకుంటూ వెళ్లడం వల్ల అనుకోని ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉన్నదని, హాస్టల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని పోలీసులు నచ్చ చెప్పే ప్రయత్నం చేసిన విద్యార్థులు వినకుండా కలెక్టరేట్ కు వెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులు ప్రత్యేక వాహనాన్ని రప్పించి విద్యార్థులను తిరిగి పాఠశాలకు చేర్చారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ప్రభాకర్, మానవపాడు తహశీల్దార్ జోషి, సీఐ విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ పాఠశాలను సందర్శించి పూర్తిస్థాయిలో పరిష్కారమవుతాయని హామీ ఇచ్చారు. విద్యార్థులను రెచ్చగొట్టి రోడ్లమీద ర్యాలీగా వెళ్లే విధంగా ప్రేరేపించిన ఉపాధ్యాయుల పై చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. విద్యార్థులను దూషించిన వారి పై ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేస్తామని వెల్లడించారు. అనంతరం విద్యార్థులు తిరిగి పాఠశాల తరగతి గదులకు వెళ్లారు.


# వ్యవసాయ విశ్వవిద్యాలయం పరీక్షల నిర్వాహణలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టిన డాక్టర్ జి.శ్రావణ్ కుమార్

## నేడు పదవీ విరమణ చేయనున్న డాక్టర్ జి.శ్రావణ్ కుమార్



బుద్వేల్, జూలై 30 (నమస్తే ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరీక్షల నిర్వాహణ విభాగంలో సుదీర్ఘ కాలం పాటు పనిచేసి, అనేక మార్పులకు, సంస్కరణలకు శ్రీకారం చుట్టిన డాక్టర్ జి.శ్రావణ్ కుమార్ ఈ నెల 31న ఉద్యోగ విరమణ చేయనున్నారు. 20 సంవత్సరాల పాటు వ్యవసాయ, వెటర్నరీ, ఉద్యాన డిగ్రీ కోర్సులకు కంబైన్డ్ కౌన్సిలింగ్ ను నిర్వహించిన చరిత్ర ఆయనకే సొంతం. ఆరు సంవత్సరాల పాటు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ గా పనిచేసిన శ్రావణ్ కుమార్ అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఆయన హయంలో డిజిటల్ ఎగ్జామినేషన్ సిస్టమ్ ను తీసుకువచ్చారు. కోవిడ్ సమయంలో ఆన్ లైన్ కాన్వకేషన్ నిర్వహించడంలో ఆయనకు అయనే సాటిగా నిలిచారు. విశ్వవిద్యాలయం ఉన్నతాధికారుల కృషి తో ఆయన కాలానికణుగుణంగా మార్పులు చేర్పులు చేస్తు మందుకు సాగారు. విశ్వవిద్యాలయం విద్యార్థులకు పార్ట్ – ఎ పరీక్షలలో ఓఎంఆర్ షీట్ విధానాన్ని ప్రవేశపెట్టారు. వర్శిటీలో నిర్మించిన ప్రత్యేక పరీక్షల భవన నిర్మాణంలో డాక్టర్ శ్రావణ్ కుమార్ పాత్ర ఉంది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో డాక్టర్ మహేందర్ రెడ్డి ఛైర్మన్ గా ఉన్న సమయంలో 11 నెలల పాటు పరీక్షల నియంత్రణ విభాగంలో పనిచేసిన ఆయన తన ప్రత్యేకతను చాటుకున్నారు. నల్గొండ జిల్లా నోమ ల ప్రాంతానికి చెందిన శ్రావణ్ కుమార్ ప్రాథమిక విద్యాభ్యాసం నోముల లోనే చేశారు. ఇంటర్మీడియట్ సూర్యాపేట్ లో చేసిన ఆయన ఇంగ్లీష్ లో ఎంఎ. ఎంఫిల్, పీహెచ్ఎ లను ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పూర్తి చేశారు. 1999లో వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా చేరిన ఆయన 20 సంవత్సరాల పాటు వర్శిటీ పరీక్షల నియంత్రణ విభాగంలోనే పనిచేశారు. డాక్టర్ శ్రావణ్ కుమార్ 40 గెస్ట్ లెక్చర్స్ ఇచ్చారు. 2023లో బెస్ట్ టీచర్ అవార్డును గెలుచుకున్న ఆయన నిరంతం విద్యార్థుల సంక్షేమం కోసం ఆలోచించడంలో ఆయనకు ఆయనే సాటి.


రమ్య , వేణుగోపాల్ రావు ల వివాహానికి హాజరై ఆశీర్వదిస్తున్న రాజేంద్రనగర్ సర్కిల్ జర్నలిస్టులు


వివాహ వేడుకలో మ్యాడమ్ మధుసూదన్, పాల్వాయి శ్రీనివాస్ నాయి తదితరులు

# ఘనంగా రమ్య, వేణుగోపాల్ రావుల వివాహ వేడుక

బుద్వేల్, జూలై 30 (నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ వాస్తవ్యులు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు , దళిత రత్న వనం నరసింహ మాదిగ , లక్ష్మీ బాయి ల కుమార్తె రమ్య వివాహం బుధవారం జొన్నాడ యాదయ్య, చంద్రకళ ల కుమారుడు వేణుగోపాల్ రావు తో ఘనంగా జరిగింది. అత్తాపూర్ ఎస్ ఎన్ ఆర్ గార్డెన్ లో వివాహం అంగ రంగ వైభవంగా జరిగింది. వివాహ వేడుకలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య, బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి , రమ్య పెద్ద నాన్న దళిత రత్న వనం శ్రీరాములు, వివిధ పార్టీల నాయకులు మ్యాడమ్ రామేశ్వర్ రావు, కొలన్ సుభాష్ రెడ్డి, సామ ఇంద్రపాల్ రెడ్డి, ఎం కొమురయ్య, ఎన్ మల్లారెడ్డి లతో పాటు సామాజిక కార్యకర్త, సీనియర్ పాత్రికేయులు మ్యాడమ్ మధుసూదన్ లు పాల్గొన్నారు. వనం నరసింహ మాదిగ కుటుంబ సభ్యులు, బంధువులు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.


రమ్య వేణుగోపాల్ రావు వివాహ వేడుకలో బి ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, కొలన్ సుభాష్ రెడ్డి, మ్యాడమ్ రామేశ్వర్ రావు తదితరులు







# రామాలయంలో పూజలు

బుద్వేల్, జూలై 30(నమస్తే ఉదయం): హైదర్ గూడ చైతన్య విలాస్ కాలనీలో గల రామాలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం స్వామి వారికి చక్ర స్నానం సేవ, సాయంత్రం పుష్పయాగం సేవ నిర్వహించారు. ఈ పూజలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ నెల 26వ తేదీ నుంచి జరుగుతున్న పూజా కార్యక్రమాలతో చైతన్య విలాస్ పరిసరాలు భక్తి పారవశ్యంతో నిండిపోయాయి. ప్రజలు పెద్ద ఎత్తున పూజలలో పాల్గొంటు స్వామీ వారి ఆశీస్సులు పొందుకుంటున్నారు. పూజా కార్యక్రమాల ఏర్పాట్లను దేవాలయ కమిటీ ప్రతినిధులు జే మహేశ్, పద్మశ్రీ తదితరులు పర్యవేక్షిస్తున్నారు.



